Regd. No. H. 18

విడిప్రతి 30 పైసలు

శుక్రవారం 7-7-72

నమ్మకమయిన బంగారు, వెండి
ఆభరణములకు
మంజుల
సిల్వర్ ప్యాలెస్
విచ్చేయండి
చిన్న బజారు-నెల్లూరు.
ప్రొప్రయిటరు:
గుండాల రఘునాథరెడ్డి
(గుండాల పేరారెడ్డి కుమారుడు)

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 44 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 27

8-7-72 శనివారమునుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
ఉదయం ఆటతో ప్రారంభం
PIYA KA GHAR
పియా కా ఘర్
అద్భుతం కరుణరసప్రధానమైన అపూర్వ
హిందీచిత్రం (కలర్)

## కౌన్సిల్ ఎన్నికల తర్వాత

# 'ఇస్మాయిల్‌కు పని లేకుండా పోయింది!'

## -ఈ వ్యాఖ్య ఎవరిదో కాదు; ముఖ్యమంత్రి పి.వి.దే!

(మా హైదరాబాదు విలేఖరి)

'ఇస్మాయిల్‌కు పనిలేకుండా పోయింది.' కౌన్సిల్ ఎన్నికల్లో శాసనసభనుండి తొమ్మిదిమంది అధికార కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నికయిన తర్వాత చేసిన యీ వ్యాఖ్య ఎవరిది? ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావుదే!

అసెంబ్లీ భవనంలో ముఖ్యమంత్రి గదిలో ఎన్నికల ఫలితాలు ప్రకటించగానే పత్రికా ప్రతినిధులతో జరిపిన ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి యీ వ్యాఖ్య రికార్డుకాకుండా పోయింది. అక్కడే కూర్చున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అర్థాంతర సంఘ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ కూడా ముఖ్యమంత్రి వెనకనే కూర్చున్నారు. ఆయన కిమ్మన లేదు. సరికదా 'యీసారినుండి నేను లేకుండా ఆయన్ను ప్రెస్సువాళ్ళతో మాట్లాడ నివ్వను' అని అన్నా పూరుకున్నాడు.

కాంగ్రెసు అగ్రనాయకులకు తాను ఇచ్చిన హామీని నిర్వహించుకొని తొమ్మిది మంది అభ్యర్థులను గెలిపించుకున్న హుషారు ఆయనలో కనపడుతూంది. కాంగ్రెసు పార్టీలోగల ఐక్యత మీద లోకి దింపేందుకు ప్రశ్నలు వేయబోతే వాళ్ళకు 'ఇది గాంధీభవనంకాదు' అని ఘాటుగా చెప్పి ముఖ్యమంత్రి ఇస్మాయిల్ నోటికి తాళంవేశాడు. 'పూర్వం స్వామిరామానందతీర్థకూడా పత్రికలవాళ్లతో సంకోచం (reservation) లేకుండా మాట్లాడుతుంటే అదొక పెద్దతంటా అయింది. అందుకని నేను లేకుండా స్వామీజీని పత్రికల వాళ్ళతో మాట్లాడనిచ్చే వాడినికాదు' అని ముఖ్యమంత్రి జరిగిన కథ గుర్తుచేశారు.

గాలి ఎటు వీస్తున్నది ఇస్మాయిల్ కూడా గ్రహించాడు. అందుకనే 'ఈ విజయం మా ముఖ్యమంత్రిగారికే చెందుతుంది' అని ప్రశ్కతాళం వేశాడు. పరిస్థితులు ఎదురయితే అణుకవగా పడివుండడం మంచిది కదా!

చెప్పవచ్చేదేమంటే ఇస్మాయిల్ ముఖ్యమంత్రి చేతిలో కీలుబొమ్మ కావడానికి అంగీకరించాడు. ఈ టేబుల్ బొమ్మను ముఖ్యమంత్రి ఎన్నాళ్ళు ఉంచుకుంటారు?

ఇంతకూ కాంగ్రెసు పార్టీనుండి క్రాసు ఓటింగు జరగలేదనడానికి ఆధారంలేదు.



తొమ్మిదిమంది కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికైనట్లు ప్రకటించిన తర్వాత, విజయోత్సాహాన్ని అణచిపెట్టుకుంటూ, హుషారుగా పత్రికావిలేఖరులతో ముచ్చటిస్తున్న ముఖ్యమంత్రి. వెనుక- ఎన్నికల వ్యూహంలో బాసటగా నిల్చిన రాజ్యసభసభ్యుడు ఎజ్. జనార్దనరెడ్డి, పి సి సి ప్రెసిడెంటు ఇస్మాయిల్, మంత్రి దేవానందరావు గారలు కూడా చిత్రంలో వున్నారు.

# తొలగింపబడినవారికి 'క్షమాభిక్ష'?

హుందాతో చిన్న ఉపన్యాసం దంచేసాడు. తనకు వదిలితే తొమ్మిదిమందినీ గెలిపించి తీరుతానని చేసినశపథం నెరవేరాక ఆయన ఉపన్యాసం సమంజసమే అని పిస్తుంది. కాని ఇది తాత్కాలికంగా వున్న విజయోత్సాహమేనని ఆయనకు తెలుసు కూడా.

పత్రికలవాళ్ళు ఇస్మాయిల్‌ను రంగం తొమ్మిదిమంది గెలిచారు; వాళ్ళకు వచ్చిన ఓట్లు మొత్తం 235, అంటే పార్టీకి వున్న దానికంటే 16 ఓట్లు ఎక్కువవచ్చాయి. కాని ఒక్క దేవానందరావుకుకాక మిగతా వారికి నిర్ణయించినన్ని ఓట్లు పోలుకాలేదు. షుమారు 20 కాంగ్రెసు ఓట్లయినా ఇతరులకుగాని, నిర్ణయించిన వ్యక్తులకుగాని పోల్‌కాలేదు. తొమ్మిదిమంది అధికార అభ్యర్థులు గెలవడంతో యీ ప్రసనల్యా వరీక్ష ఎవరూ చేయడంలేదు. రాజ్యసభ ఎన్నికలలో ఇండిపెండెంట్లు అవలంబించిన మార్గాలుకూడా పరిహరించ బడలేదు.

ఏదయినా సాధించిన విజయాన్ని మించిన రుజువు ఏముంటుంది? Nothing succeeds like success అన్నారు పెద్దలు. అందుకని ముఖ్యమంత్రి ఎత్తుగడల పరాకాష్ఠ విజయంలో కనపడుతుంది.

అందుకనే శ్రీ పి. వి. యీ వెలుతురుండగానే ఇల్లు చక్కబెట్టుకోవడానికి కృషి ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు తన చెప్పుచేతల్లోకి రావాలి- ఇది ముఖ్యమంత్రి తరువాత ధ్యేయం. ఇస్మాయిల్ భజనపరుడుగా మారినా ఆయనను నమ్మడంకల్ల నక్కతోక వేయడంమాని కళ్యాణగీతం పాడుతుందా? అందుకనే క్రమశిక్షణల విచారణ సంఘం నియమించే అధికారం తన హస్తగతం చేసుకున్నాడు ముఖ్యమంత్రి.

కౌన్సిల్ ఎన్నికల్లో అసమ్మతీయులు తమ శక్తిసామర్థ్యాలను ప్రదర్శించుకున్నారు. ఘటనాఘటన చాతుర్యం చూపారు రాజ్యసభ ఎన్నికల్లో చూస్తూ వూరుకోవడంచేత అరాచకం అయింది; యీనాడు కౌన్సిల్ ఎన్నికల్లో సహకరించి కాంగ్రెసు అభ్యర్థులను నిక్షేపంలాగా

—[illegible]వ 7వ పేజీలో

CHANDRA BHAVAN
DELUXE
(Air Conditioned)
BOARDING & LODGING
(Near Swatantra Park)
NELLORE.

Rooms with Telephone and Channel Music. Luxuriously furnished to your choicest taste. Most courteous service. Ample parking place for your Cars.

Tel: 613

M. S. Suryanarayana.
Managing partner

కామధేను శిల్క్స్
(APPROVED RETAIL CALICO SHOW ROOM)
న్యూ టెక్స్‌టైల్స్ షో - రూము
చిన్నబజారు (Tel: 946) నెల్లూరు.
మీ అభిరుచులకు అనుగుణంగా నాగరిక డిజైనులలో
అన్నిరకములు తెప్పించియున్నాము.
కంచి - కొళ్ళేగాల్
ధర్మవరం - బెనారస్
ఔరంగాబాద్ - వరయూర్
మాధవరం - మధుర
కోయంబత్తూరు - కోడంబాకం
గ్వాలియర్, కాల్‌సిల్కు, బాంబే డైయింగ్,
మఫత్‌లాల్ బెంగాల్ సూటింగులు
షర్టింగులు, ధోవతులు.
దయచేసి ఒకసారి విచ్చేయండి. అందరి కోర్కెలు తీర్చగల
కామధేనువు అని రుజువుకాగలదు.

# సిప్లా– మద్రాసు– మధుర



ఈ వంక్తులుండేవ్పటికి సిప్లా సమావేశాల పర్యవసానం చదువరులకు తెలిసి వుంటుంది. ఈవంక్తులు వ్రాసేవరకు అన్నీ డొంకతిరుగుడు వార్తలే; అసలైన వివాదాలలో సమాధాన సూచన కూమ్యాశాల మధ్య ఎక్కడా కన్పించకున్నా, ముచ్చటగా మూడు ముసాయిదాలలోవున్న సమానాంశాలను వెతికి పట్టుకున్నారట. ఇటీవల దినపత్రికలలో వచ్చే వార్తల వైనం చిత్రంగావున్నది. వారు వీరిని కలిశారు, వారివెంబడి ఫలానావారు, వీరి వెంబడి ఫలానావారు వచ్చారు, ఆ పిమ్మట అంతా కలిసి అనేకంగా చర్చించారు, మొత్తాన దోరణి సఖ్యభావాన్నే ద్యోతకంచేసింది వగైరా, వగైరా– ఇందులో ఎక్కడా ఏమి చర్చించారు, దానిఫలితమేమి అనే అంశమే వుండదు. ఈ విధంగా విలువగల కాగితాన్ని (newsprint) ఖరాబు చేయడం దేంకో? ఈ కళను వీరికి నేర్పిన బిజ్జ ఎవరో? ఇంతకూ చెప్పవచ్చిందేమంటే ముఖ్యమైన అభిప్రాయభేదాలు మునుపటి వలెనే వుండిపోయినా, మరొక సమావేశంలో అవి పరిష్కారం కాగలవు మన చాతుర్యం కాదంటి, మన బలం మనల్ని రక్షిస్తుంది. చర్చలలో మనకు శక్తినిచ్చేది అదే. మిగిలిన హడావిడి అంతా హంబక్కే.

. . .

సిప్లా సమావేశం అంతర్జాతీయ ప్రాముఖ్యాన్ని పొందినదైతే, చెన్నపురిలో జరిగిన ఒక సమావేశం జాతీయ ప్రాముఖ్యంగలది. ఇందులో హేమాహేమీలు పాల్గొన్నారు. రాజాజీ ఆశీర్వదించారు– అది స్వతంత్రపార్టీ సమావేశమని వేరుగా చెప్పవలెనా? అది ఈసారి కొత్తపుంతను తొక్కవలెనని తీర్మానించుకున్నది. తక్షణమె గరీబీ హటావో, నిరుద్యోగం నిర్మూలం కావలసిందే! అని సభ్యులు బిగ్గరగా కేకలువేశారు. మసాని ఉవాచ: "ఈ పేదరికం మన పార్టీకి కొత్తదికాదు. 1959 నుంచీ దీనివిషయం నొక్కిచెబుతున్నాం. మా పార్టీ పారిశ్రామిక పాలసీ అమలుజరిగితే నిరుద్యోగం వుండదు. కార్మికులను దుర్వినియోగపరచనిపార్టీ మా పార్టీ ఒక్కటే! మేము కోరేది సాంఘికన్యాయం. సోషలిజం లేక సర్కారీ కాపిటలిజం మాకు గిట్టదు." నమ్ము– నమ్మకపో అదీ స్వతంత్రపార్టీ విధానం!

కొత్తగా పార్టీకధ్యక్షుడైన పీలుమోడీ నిజాయితీగల మనిషి. అందుకే ఆయనన్నాడు: "మనం సరియైన సమయంలో బేసబబుగా భాషించాము. ఇకమీద అసమయంలో మంచిమాటలు మాట్లాడమని అనుకుందాం. మంచిసమయంలో మంచిమాటలే పల్కుదాం."

సరే, ఇకమీద ఈ స్వతంత్రవాదులు చేయదలచుకున్న పని ఏమిటి? జనరల్ కౌన్సిల్ తీర్మానించింది: "ద్రోహములనే దుర్మార్గపు రాజకీయ పంథాను విరోధించడానికి దేశమంతా తిరిగి ఉద్యమాన్ని పార్టీ సభ్యులు సాగించవలెను. ఎన్నికల విధానం మార్పుగావలెను. ద్రవ్యశక్తి, దొంగసొమ్ముశక్తి విపరీతమైపోగా నిజాయితీగల పేదవాడు ఎన్నికగావడం అసంభవం కావున ఎన్నికల విధానం మార్పుగావలెను." అందుకు మేము స్వాగతం పల్కుతున్నాం.

వ్యక్తికిగాక పార్టీకి వోట్‌వేసే పద్ధతి మంచిదని మేము లోగా ఈ కీర్తికలానే సూచించివుంటిమి. స్వతంత్రపార్టీ దానినే ఆమోదించింది. ఇతర పార్టీలనేకం ఈ భావాన్నే లోగడ వ్యక్తంచేసినవి. స్వతంత్ర పార్టీ కృషివల్ల ఎన్నిక సంస్కరణ జరిగితే సంతోషిస్తాం. ద్రోహులను కఠినంగా శిక్షించేమార్గంకూడా దొరికితే ఆనందిస్తాం. ఒకప్పాలొని వ్యవస్థ పరివర్తనాన్ని నూతన్న ప్రభుత్వానికి నివాళులిస్తూనే, ద్రోహం చేసినవారిని– ద్రోహులను అదరించినవారిని మేము నిరసించక తప్పలేదు. స్వతంత్ర వీరాగ్రేసరులు ఆ మాటనే ఎక్కువగా పరిపాలించే పార్టీమీద విసిరికొట్టినారు.

సీలింగ్ విషయంలో సంపన్నులైన వ్యవసాయకుల భావాన్నే వేదవాక్యంగా భావించి స్వతంత్ర వీరులు బిందులు తొక్కినారు.

. . .

చెన్నపురిలో ఈ తతంగం జరిగితే,

—కొరవ 12 వ పేజీలో




ఒంగోలులోని ఎం. జి. బ్రదర్స్ కొఅనుండి మొదటి ట్రాక్టరను ఎస్. పి. శ్రీ ఐ. ఎస్. ఎల్. నరసింహాన్ విడుదల చేశారు. చిత్రంలో ట్రాక్టరుకు ఎడమవైపు వరుసగా–ట్రాక్టరుకొన్న రైతు కోలిరెడ్డి సింగవరిరావు, ఎల్. ఎం. బి. ప్రెసిడెంటు శ్రీ పోలిరెడ్డి, మద్రాసు 'టాఫె' ప్రతినిధి శ్రీ ఎం చక్రపాణి, ఎస్. పి. శ్రీ నరసింహాన్, ఆయనకు రెండవవ్యక్తి ఎం. జి. బ్రదర్స్ ప్రొప్రయిటర్లలో ఒకరైన శ్రీ ఎం. ఎల్. హంపయ్య, ట్రాక్టరుకు కుడివైపున ఒంగోలు సమితి అధ్యక్షుడు పోతల చెంచయ్యగారలు వున్నారు.

# బ్రాహ్మణోద్యోగులు ఏకమై ముస్లింను అణగదొక్కారా?



బ్రౌన్‌కు లేఖలు వ్రాసినవారిలో రకరకాలవారున్నారు. వారంతా ఆ లేఖల్లో నానారకాల ప్రార్థనలు వినతులు చేసుకోవడంతోపాటు వివిధ విధాల ఆరోపణలు చేసినవారుకూడా వున్నారు. ఉదాహరణకు ఒక్క నెల్లూరు లేఖలలోనే అప్పటి పోస్టల్ శాఖకు సంబంధించి, నెల్లూరు పోస్టల్ శాఖ ఉద్యోగస్థుల లంచగొండితనం వ్యవహారాలపై ఇంకా ఇటువంటి విషయాలపై 1849, 50 లలో ఎన్నెన్నో ఆరోపణలు చేసివున్నారు.

ఇందులో - నెల్లూరుజిల్లా రామాయపట్నానికి చెందిన వసువులేటి బైరాగిఅనే తపాలా బంట్రోతు అసిస్టెంటు పోస్టుమాస్టరు క్రింద పనిచేస్తుండిన కళ్ళేపల్లి రామారావు అనే ఒక ముఖ్యఉద్యోగి అనేక ఆరోపణలు పిర్యాదులు చేస్తూ బ్రౌన్‌కు అర్జీల పరంపరను పంపుకొని నానాగొడవ చేసివున్నాడు. ఈ సుదీర్ఘమైన జాబులు చదివితే ఎంతో నమ్మకంగా వ్రాశాడని అనిపిస్తుంది. కానీ తీరా అన్నీ తుస్సుమనిపోయాయి. ఒక జాబుపై బ్రౌన్ స్వయంగా ఇట్లా వ్రాసి పెట్టిపోయాడు: "The numerous complaints against Rama Rao have been proved false" (అంటే, రామారావుపై వచ్చిన ఆరోపణలు తప్పుడివి అని ఋజువయ్యాయి) ఇది చూచిన తర్వాత, బ్రౌన్ జరిపించిన విచారణ సరియైనదికాదనో లేక ఆరోపణలు చేసినవాడు ఏదో దురుద్దేశాలతో చేశాడనో అనుకోవలసి వుంటుంది. ఏమైనా ఈ తపాలాశాఖకు సంబంధించి నెల్లూరు జాబులు ఎన్నో కుతూహలకరమైనవి చాలా వున్నాయి.

పై దానినిబట్టి ఈ జాబుల్లో వున్నవన్నీ, ముఖ్యంగా ఆరోపణలవంటివి అక్షరాలా నిజమైనవని అనుకోడానికిలేదు. ఎవ్వరు కూడా ఏదైనా ఒక సంఘటనను ఎన్నో కోణాలనుండి పరిశీలించి దాని తాలూకు నిజానిజాలను నిగ్గుతేల్చవలసి వుంటుందనేది లోకసహజమే. అట్లని అన్ని జాబులలోనూ వుండే అన్ని ఆరోపణలూ సర్వాబద్ధమని కొట్టిపారవేయడమూ సబబుకాదు. ఏమైనా ఈ క్రింది జాబులో పేర్కొనబడిన వివిధ అంశాలను గాఢంగా పరిశీలించవలసినవిగా కనపడుతున్నాయని చెప్పడానికే ఇంత ఉపోద్ఘాతంవంటిది వ్రాయవలసివచ్చింది.

ఇక చదవండి ఈ జాబు!

—కొరవ 11 వ పేజీలో



మన పిల్లలు మనమీద ఆధారపడతారు

అవును, మనం వారిని శ్రద్ధగా చూడాలి. పిల్లల పెంపకం మన బాధ్యత. పోషకాహారం, మంచి దుస్తులూ, విద్య వారి హక్కు. పెరిగి పెద్దవారయినప్పుడు మంచి ఉద్యోగానికి కూడా వారికి హక్కు ఉండాలి.

ఎక్కువ మంది పిల్లలు ఉన్నట్టయితే, ఈ నిత్యావసరాలు, సదుపాయాలు మనం కల్పించగలమా? కల్పించలేము! దీనికి ఒకటే సమాధానం–

కుటుంబం ఎంత చిన్నదయితే, ఇంట్లో ప్రతి బిడ్డకూ అంత శ్రద్ధ, ప్రేమ లభిస్తాయి.

ఉచితంగా సలహా సహాయాలకు కుటుంబ నియంత్రణ కేంద్రం సందర్శించండి.

davp 72/56

వెంకటగిరికి కారుచీకటిలో కాంతిరేఖగా

# క్లస్టర్ స్కీమ్ వచ్చింది-
## కాని రైతులు డబ్బులేక, ఇచ్చిన కరెంటును వుపయోగించుకోలేకుండావున్నారు!

నెల్లూరు జిల్లా మీద - అందులోను ఎదుగుబొదుగు లేకుండా, దిక్కూ దివాణం లేకుండా, అడిగి సాధించుకునే దమ్ములేకుండా, దమ్మిడీకి కొరగాని విధంగా పడివున్న మెట్టతాలూకాలమీద మహాఘనత వహించిన ప్రభుత్వం చల్లని

మా ప్రత్యేక విలేఖరి


చూపులు పడడమే అరుదు. ఒకవేళ పడ్డా అవి మాటలకే పరిమితమై, చేతలదాకా రాకపోవడం మనం తరచు చూస్తున్న నాటకం! ఇలాంటి పరిస్థితుల్లో- చిమ్మచీకటిలో మునిగివున్న మన గ్రామాలకు వెలుగుబాటలు వేయడానికి మన రైతాంగానికి గట్టిమేలు తలపెట్టబడింది వెంకటగిరి క్లస్టర్ స్కీముద్వారా!

సోమశిల ఆశలేదు వెంకటగిరికి! మన దౌర్భాగ్యం-సోమశిల ఒక రాజకీయ చిదమై పోయింది; రాజకీయ వివాదమై పోయింది. జిల్లా రాజకీయాల్లో వి రెండు వర్గాలో జుట్టుజుట్టు పట్టుకోడానికి సిద్ధమైనప్పుడు 'సోమశిల' ఒక సాకుగా వారకిమిక వాళరు చూసుకునే బాకుగా వాడబడుతోంది మెట్టతాలూకాల ఉద్ధరణే తమ రాజకీయ లక్ష్యమైనట్లు కొందరు వుపన్యాసాలిచ్చి, రైతాంగం కడుపునింపి, తమ పబ్బం గడుపుకోవడం ఒక దౌర్భాగ్యపు సంప్రదాయంగా దాపురించింది. ఈ పరిస్థితుల్లో అసలు సోమశిల - అది సమగ్రం కానీయండి, అసమగ్రం కానీయండి- వస్తుందనే ఆశ ఒక కలగా మిగిలిపోయింది!

సోమశిలను సాధించడానికనే పేరుతో రెండేళ్ళ క్రితం ఆరేడు వందలమంది రైతు ప్రతినిధులు (?) స్పెషల్ రైలెక్కి దేశమంతా చుట్టిపచ్చినప్పుడు, ఢిల్లీలో కేంద్ర మంత్రి శ్రీ కె. ఎల్. రావుగారి గృహ ప్రాంగణంలో వెంకటగిరి క్లస్టర్ స్కీము పుట్టింది. వెంకటగిరితాలూకాలో 77 గ్రామాలకు విద్యుత్తు ప్రసాదించడానికి రూరల్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్‌వారు 97 లక్షలు మంజూరు చేశారని, ఆం. ప్ర. ఎలక్ట్రిసిటీ బోర్డు ద్వారా ఆ పథకం అమలుజరుప బడుతుందని ఆరోజున రూరల్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్ అధికారి శ్రీ వెంకటప్ప ప్రకటించారు. సోమశిలమాట దేవుడెరుగ్గాని, కనీసం వెంకటగిరి తాలూకాకు ఒక ప్రయోజనకరమైన పథకం మంజూరైనందుకు ఆరోజు సభకొచ్చిన ఈ ప్రత్యేక విలేఖరి ఎంతో సంతోషించాడు.

వెంకటగిరితాలూకాలో మొత్తంగ్రామాల సంఖ్య 132. అందులో 29 గ్రామాలకు యిదివరకే కరెంటు యివ్వబడింది. ఇప్పుడు క్లస్టరుస్కీము మంజూరైంది 77 గ్రామాలకు. పోతే- మిగిలిన 26 గ్రామాల గతేమిటి? అవేం పాపంచేశాయని వాటిని స్కీములో చేర్చలేదు? ఏ ప్రాతిపదికమీద దేన్ని ప్రమాణంగాతీసికుని 77 గ్రామాలను మాత్రమే ఎన్నికచేసి, స్కీములోచేర్చారు? - ఈ ప్రశ్నలకు సమాధానం దొరకదు. ఎవరోచేశారు. అప్పుడేదో హడావుడిలో ఏవోకొన్నిగ్రామాలను లిస్టులోచేర్చి చేతులు దులుపుకున్నారు. అందులో యిలాంటి అవకతవకలు యేర్పడ్డాయి.

—కొరవ 8 వ పేజీలో



పైచిత్రం: ఇప్పటికి 180 కోట్లు ఖర్చయిన నాగార్జున సాగరం క్రింద-ఎడమవైపు- నవశకంలోకి అడుగు పెడుతున్న రైతు, కుడివైపు- వరిచేలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎం. కోటీశ్వరరావు.

# నాగార్జునసాగర్ క్రింద నవశకం!

"ఆధునికయుగపు ఆలయం" అని దానిని వర్ణించారు జవహర్లాల్ నెహ్రూ- "ఇది మీరు వెల్గించిన దీపం" అంది

శ్రీవి.పాండురంగారావు

ఆయనతో ఒక రైతు వనిత. ఆ ఆలయం ఆ దీపం-నాగార్జున సాగరం-చరిత్ర వర్తమానంతో చేతులు కలిపి బంగరు భవిష్యత్తుకు బాటలు తీర్చే ఈ అద్భుతమైన ప్రాజెక్టు గురించి ఏమి చెప్పినా అతిశయోక్తిలాగే వుంటుంది. కాని రాళ్ళలో, ఎండలో, ఎండిపోయిన పైర్లతో వానదేవుడికై తలెత్తి చూసి నిరాశ చెందే గ్రామాలలో జీవచ్ఛవంవలెవుండినప్రాంతం ఈ నాడు నవజీవంతో, గలగల పారే నీటులతో, పచ్చటి పైర్లతో, ఉత్సాహం చిందులు త్రొక్కే గ్రామాలతో - అలరారుతున్నది అంటే, గుంటూరు, ఖమ్మం, నల్గొండ జిల్లాల 20 లక్షల ఎకరాలకు పైగా సరిక్రొత్త శకం ప్రారంభం అయింది అంటే అదంతా కృష్ణవేణమ్మ జలసంపదను సద్వినియోగం చేస్తున్న నాగార్జున సాగర్ చలవే! కుడివైపున జవహర్ కాలువ, ఎడమ వైపున లాల్‌బహదూర్ కాలువ అక్షరాల ప్రాణాలను కొనిపోతున్నాయి.

నర్సరావ్‌పేట జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ ఎం. కోటీశ్వరరావు -"అసలు ఇక్కడ వ్యవసాయపు తీరుతెన్నులే మారిపోయాయి. ఇంతకుముందు పొకపంట పండించోట యిప్పుడు రెండు పండుతున్నాయి. యింతకుముందు పండించని పంటలు ఇప్పుడు పండిస్తున్నారు" అని వివరించారు. ఈ ప్రాంతానికి సరయిన వరిరకం ఏదో గుర్తించడానికి ప్రయోగ క్షేత్రాలు నెలకొల్పారు. మెట్ట సన్నాలు, కావేరి, జయ, రత్న రకాలను పరీక్షిస్తున్నారు. రత్న అనువైనదిగా కనుపడుతుంది. లక్ష ఎకరాలమేర టి ఎం వి-2 వేరుశెనగ, జి-3 జి-4 జొన్నలు వేస్తున్నారు. ఇంకా కోటీశ్వరరావు ఇట్లా చెప్పారు "ఇంతకుముందయితే కేవలం కాకిగుడ్లు తయారీకి పనికివచ్చే సి-2 మెట్ట ప్రత్తి పండించేవారు. ఇప్పుడు ఎం. సి. యు 5, అధిక పొడుగుపింజ ప్రత్తి రకాలు 30000 ఎకరాలలో పండిస్తున్నారు.

'రబీ'కి వేరుశెనగ వేస్తున్నారు. ఇప్పటిక్కడ ఐ డి. వరి-వేరుశెనగ, మాగాణి వరి-వేరుశెనగ, వేరుశెనగ - వేరుశెనగ- ఇట్లా పండిస్తున్నారు. ఇంతకుముందు ఏడాదికోసారి పొగాకు పండేది. మార్చి-సెప్టెంబరుల మధ్య పొలం పడువుగా వుండేది. కాని ఇప్పుడు మే-ఆగస్టుల మధ్య నువ్వులు వేస్తున్నారు.' అని చెప్పారు. నన్నూరక ఉద్యోగి శ్రీ కె. నరసింహారావు.

అంతేకాదు, 'దుగ్గిరాల పసుపు' వంటి వాణిజ్యపు పైర్లను పెంచనారంభిస్తున్నారు. దొండ, బెండ, వంగ, మిరప, కాలిఫ్లవర్, క్యాబేజి, బీరగడ దుంపలవంటి రకరకాల కూరలు ఇతోధికంగా పండిస్తున్నారు.

—కొరవ 10 వ పేజీలో





అధిక దిగుబడికి, మిశ్రమ ఎరువుల రూపములో ఎక్కువ పోషక పదార్థములను పైరులకు అందించవలసిన అవసరం ఎంతైనా వుంది. మీ భూసారమును పెంచుటకు తద్వారా మీకు ఆర్థిక విజయమును చేకూర్చుటకు ఎక్కువ పోషకపదార్థములను కలిగియున్న 'సుఫల' మిశ్రమ రసాయనపు ఎరువులను వాడండి.

పలురకములైన పైరులకు, మేలైన ఎరువు 'సుఫల' 15:15:15 అధిక దిగుబడి రకములకు. వరి, మొక్కజొన్న, జొన్న, వేరుశనగ, పసుపు, మిరప, ప్రత్తి, చెరకు, అరటి మొదలగు పంటలకు వాడవలసిన ఎరువు 'సుఫల' 15:15:15.

మీ భూమినుండి బంగారం పండించటం
కొరకు 'సుఫల' 15:15:15 వాడండి

గుంటూరుజిల్లా, మంగళగిరిలోనున్న మా భూసార పరిశీలనా కేంద్రమునుండి 'ఉచిత' భూసార పరిశీలనాసేవ పొందండి. "మీ నేలనెరిగి సాగుచేయండి."

ఇతర వివరములకు వ్రాయండి.
ది ఫెర్టిలైజర్
కార్పొరేషన్ ఆఫ్
ఇండియా లి.
(ట్రాంబే యూనిట్)
(కేంద్రప్రభుత్వ యాజమాన్య సంస్థ)
5-10-173 ఫతేమైదాన్ రోడ్,
హైదరాబాద్-4.

